

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం | 14 జులై 2025
పేజీలు 8




## టిడి జనార్ధన్‌కి ఘన స్వాగతం పలికిన చమర్తి

**-రాజంపేటలో కార్యకర్తలతో కలిసి ఆత్మీయ స్వాగతం**

రాజంపేట, మేజర్ న్యూస్:
టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్దన్ కి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు.రాజంపేట సమీపంలోని హరిత హెూటల్ సమీపంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనార్దన్ తో చమర్తి ఆత్మీయ పలకరింపు తర్వాత కార్యకర్తలతో కలిసి ఒంటిమిట్ట కోదండ రామాలయం కు బయలుదేరారు. ఈ కార్యక్రమం లో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్ రాజు, కొండూరు శరత్ కుమార్ రాజు,సుబ్రమణ్యం నాయుడు,కొండా శ్రీనివాసులు, సతీష్ కుమార్ రాజు,పోలి శివ కుమార్,పరుశురాం నాయుడు, శంకర్ రాజు,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నమయ్య డ్యాం నిర్మాణ పనులు

# అతి త్వరలో మొదలు

**-అత్యంత సాంకేతిక బృందంతో కలిసి డ్యామ్ ను పరిశీలించిన చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట,మేజర్ న్యూస్:
రాజంపేట ప్రజల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం అతి త్వరలోనే మొదలుపెట్టి పూర్తి చేయనున్నది అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఆదివారం రాజంపేట అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం పరిసర ప్రాంతాలను ప్రాజెక్టు సాంకేతిక నిపుణులు పోలవరం సి ఈ రమేష్ ,రాజు జియాలజిస్ట్ విజయవాడ, విజయ భాస్కర్ సి ఈ,సత్యనారాయణ జాయింట్ సెక్రెటరీ కడప సీఈ కమిటీ బృందంతో కలిసి మిగతా 2లో



**ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేయడమే**

# తెదేపా లక్ష్యం

**-రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

నందలూరు,మేజర్ న్యూస్:
ఆదివారం సాయంత్రం నందలూరు మండలం దుర్గాపురం నందు ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే అభివృద్ధి మా మిగతా 2లో



## ఒంటిమిట్టలో రాములవారి ఆశీస్సులు తీసుకున్న టిడి జనార్ధన్, జగన్ మోహన్‌రాజు

**-ప్రజల కోసమే మా ప్రతి అడుగు జగన్మోహన్ రాజు**

**-ప్రజా సమస్యల పరిష్కార శక్తి టిడిపికే ఉంది" టి డి జనార్ధన్**

2 లో



## ఇంజనీరింగ్,ఎంబీఏ,ఎంసీఏ విద్యకు ప్రసిద్ధి విశ్వం ఇంజనీరింగ్ కళాశాల

**- జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులు**

**- అటానమస్ హెూదాతో పెరిగిన కళాశాల ఇమేజ్**

2 లో

**- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న చైర్మన్ ప్రభాకర్ రెడ్డి**

**- సుదూర ప్రాంతాల విద్యార్థులకు అందుబాటులో బస్సు సౌకర్యం**







## ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేయడమే తెదేపా లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**బాధ్యతగా భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన కోసం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంకా భవిష్యత్తులో మరెన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర సీఎం చేపట్టబోయే ప్రతి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగినది జరిగిందన్నారు.అంతేకాకుండా 2047 సంవత్సరానికి ప్రపంచ పటంలో అమరావతి మొదటి స్థానంలో నిలబడే దానికి ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య ,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు సర్పంచ్ మోదపోతుల రాము, 93 బూతు కన్వీనర్ మనీ ,నందలూరు గ్రామ అధ్యక్షులు కట్ట సుబ్రహ్మణ్యం ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ ,నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, నాయకులు రమేష్, గంగాధర్, గంగనపల్లి శీను, బుర్ర సుబ్బరాయుడు, శివ ,దినేష్, మణికంఠ ,నరసింహులు ,రెడ్డి శేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్,ఎంబీఏ,ఎంసీఏ విద్యకు ప్రసిద్ధి విశ్వం ఇంజనీరింగ్ కళాశాల

**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్,ఎంబీఏ,ఎంసీఏ విద్యలో అన్నమయ్య జిల్లాలో అగ్రగామి సంస్థల్లో ఒకటిగా కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ఏఐఎంఎల్, ఏఐడీఎస్, సీఎస్సీ, సీఎస్‌టి, సీఎస్,ఇసిఇ, ఈఈఈ, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ తదితర ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.అటానమస్ హోదా ఉంది,అత్యాధునిక ల్యాబ్ సౌకర్యం,అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన కళాశాల యొక్క ప్రత్యేకతలు.వివిధ కార్పోరేట్ కంపెనీలతో బలమైన సంబంధాలు కలిగి ఉండడం ద్వారా ప్రతి ఏడాది ఎక్కువ సంఖ్యలో ప్రాంగణ నియామకాలు జరుగుతున్నాయి.అంతర్జాతీయ యూని వర్శిటీలు, పరిశ్రమలతో ఎంఓయులు ఉన్నాయి. విశాలమైన తరగతి గదులు,ఆపై అత్యుత్తమ హాస్టల్ వసతి భవనాలతో విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తోంది. కళాశాలలో ఇంజనీరింగ్,ఎంసిఏ,ఎంబీలో కోర్సులలో చేరితే చాలు విద్యార్థులు ఉద్యోగంతో బయటకు వెళ్ళవచ్చుననే ధీమా కల్పిస్తున్నారు.నాణ్యత,అత్యాధునిక ప్రమాణాలు కలిగిన విద్యాబోధనతో కళాశాల యాజమాన్యం ముందుకు సాగుతోంది.కళాశాలలో సెమినార్లు నిర్వహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు సత్తాచాటేందుకు శిక్షణ ఇస్తున్నారన్నారు. విద్యతోపాటు క్రీడలలోను విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికి తీస్తున్నారు.తద్వారా విద్యార్థులు క్రీడలలో యూనివర్సిటీ స్థాయి,రాష్ట్రస్థాయిలో సత్తా చాటుతున్నారు. విశ్వం విద్యా సంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు బాటలు వేస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో శరవేగంగా కళాశాల అభివృద్ధి చెందుతోంది.కళాశాల ప్రాంగణం ఆహ్లాదకరంగా ఉంది. డాక్టరేట్,ప్రొఫెసర్లుగా ఉన్నవారే ఎక్కువగా కళాశాలలో విధులు నిర్వహిస్తుండడం మరో ముఖ్య అంశం.తరచూ విద్యార్థులను ఇండస్ట్రీ విజిట్,ఫీల్డ్ విజిట్ కార్యక్రమాలకు తీసుకెళ్లి వారికి ప్రత్యక్ష పరిజ్ఞానాన్ని అందజేస్తున్నారు.ప్రస్తుతం 2025 – 26 విద్యాసంవత్సరానికి ఈఏపీ సెట్ కౌన్సిలింగ్ జరుగుతోంది.దీంతో విద్యార్థుల చూపు విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ఎంపకి పైపు మళ్ళింది.స్వయం కృషితో పైకొచ్చిన రైతు బిడ్డ,ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణలో ప్రావీణ్యుడుగా ప్రభాకర్ రెడ్డి ప్రసిద్ధి గడించారు.సునిశాలమైన మైదానం,ఎక్కడా లేనివిధంగా అత్యాధునిక క్రీడా మైదానం ఈ కళాశాల ప్రత్యేకత.అదేవిధంగా సుదూర ప్రాంతాల విద్యార్థులకు అందుబాటులో బస్సు సౌకర్యం ఉంది.ఏవిధంగా చూసినా ఇంజినీరింగ్,ఎంబీఏ చదివే విద్యార్థులకు విశ్వం కళాశాల నిస్సందేహంగా ఎంపిక చేసుకోవచ్చు.విశ్వంలో చదవితే ఉజ్వల భవిష్యత్తు ఖాయమనే ధీమా అటు విద్యార్థులు వారి తల్లిదండ్రులలో కనిపిస్తోంది.బ్రాండ్ ఇమేజ్ ఉంది.నాణ్యమైన విద్య,వసతి,అనుభవం కలిగిన అధ్యాపకులు,సౌకర్యాలు బాగున్నాయి.అగ్రశ్రేణి కళాశాలల్లో ఒకటిగా ఇది కూడా ప్రసిద్ధిగాంచింది.దీంతో మేనేజ్మెంట్ కోటా,కన్వీనర్ కోటాలో విద్యార్థులు విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.ఇదే తరహాలో భవిష్యత్తులో విద్యార్థులు సత్తాచాటితే విశ్వం కళాశాల అగ్రగామిగా నిలిచేందుకు మరెంతో కాలం పట్టదని విద్యా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.







## అన్నమయ్య డ్యాం పునర్నిర్మాణం పనులు అతి త్వరలో మొదలు

**(మొదటి పేజీ తరువాయి)**చమర్తి జగన్ మోహన్ రాజు అన్నమయ్య ప్రాజెక్ట్ ను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా,అన్నమయ్య ప్రాజెక్ట్ పునర్నిర్మాణం కోసం పరిసర ప్రాంతాలను ఆదివారం ప్రాజెక్టు సాంకేతిక నిపుణుల కమిటీ పర్యటించిందని,ప్రభుత్వం నియమించిన ఆరుగురితో కూడిన ఈ నిపుణుల కమిటీ బృందం అన్నమయ్య ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిపోయిన ప్రాంతంలో పర్యటించారని.ప్రాజెక్టు డిజైన్ నిర్మాణం,కార్యా చరణ సవాళ్ల ను అధ్యయనం చేయడం జరిగిందనీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి త్వరిత గతన నిర్మాణం చేపట్టి పూర్తిచేయునట్లు అయన వెల్లడించారు.మాట చెప్పిన ప్రకారం డ్యాం పూర్తి చేసి రాజంపేట ప్రజలకు మంచి చేస్తామని ఆయన తెలిపారు.

## ఒంటిమిట్టలో రాములవారి ఆశీస్సులు తీసుకున్న టిడి జనార్ధన్, జగన్ మోహన్‌రాజు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ పరిధిలో ప్రతి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు తెలిపారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, టిడీ. జనార్ధన్, జగన్మోహన్ రాజులు ఆదివారం ఒంటిమిట్ట పుణ్యక్షేత్రానికి చేరుకుని కోదండరామస్వామి దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాములవారి వైభవం, ఆలయ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి, కాంట్రాక్టర్ ఎస్వీ రమణ నేతలను ఆలయం వద్ద నుంచే గజమాలతో ఘన స్వాగతం పలికారు. పసుపు, కుంకుమలతో అర్చనలు చేసి ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేయగా, పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొని ఆ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ "రాజంపేటలో ప్రతి గ్రామానికి అభివృద్ధిని తీసుకురావడమే మా లక్ష్యం. ప్రతి ఇంట్లో టిడిపి జెండా ఎగరాలి. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాము. గ్రామాల నుండి కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు చేరువై సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తాము. రాములవారి ఆశీస్సులతో పార్టీ మరింత బలోపేతం అవుతుంది." అని తెలిపారు.పోలిట్ బ్యూరో సభ్యుడు, టి డి జనార్ధన్ మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీకి మాత్రమే పల్లెల సమస్యలను బయటకు తీసి పరిష్కరించే శక్తి ఉంది. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, పింఛన్లు, ఇళ్ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. రాములవారి ఆశీస్సులతో ప్రజల ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి కార్యకర్త అడుగులు వేయాలి." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మౌలాలి, మల్లేశు, పిచ్చయ్య, రోశయ్య, ఆలూరు, వెంకట సుబ్బయ్య, శ్రీహరి, మల్లికార్జున, చింతగింజల సుబ్రహ్మణ్యం, రమణ, రమేష్, శ్రీను, బాలకృష్ణ, వినోద్, రఘు, సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, చంద్రపాల్, పెంచలయ్య, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





సూర్య
సోమవారం
14 జులై 2025

## సుంకేసుల భాష ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** కడప జిల్లా నూర్ భాషా (కార్యవర్గ సమావేశ సంఘం) మంటపంపల్లి ఎంపీటీసీ మరియు నూరు భాష దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు సుంకేసుల భాష ఆధ్వర్యంలో ఏకశిలా నగరం ఒంటిమిట్ట హరిత హెూటల్ నందు ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా కార్యవర్గ సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల కుల కార్యవర్గ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్క ప్రతి ఒక్కరికి కడప జిల్లా దూదేకుల కుల సంఘ అధ్యక్షుడు సుంకేసుల భాష మాట్లాడుతూ సమావేశానికి తన ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు . అధ్యక్షుడు భాష కార్యవర్గ సమావేశానికి హాజరైన రాష్ట్ర నాయకులు పీర్ మహమ్మద్ అలియాస్ బుజ్జి మరియు ఫెడరేషన్ చైర్మన్ మాజీ డాక్టర్ బాబన్ గీతాంజలి విద్యా సంస్థల అధినేత నాగూర్ బాబు కడప జిల్లా రాష్ట్ర బాడీ రాజన్న కమల్ హుస్సేన్ ఒంటిమిట్ట మండల నాయకులు నురుల ట్రస్ట్ అధినేత అబ్దుల్ క్వారీ సుహాన్ చాలా బాద్ బుజ్జి నూర్ భాషా లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బావ మరదలు ఇరువురు మృతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండల పరిధిలోని శెట్టిగుంట వద్ద స్కూటీ లో వెళుతుండగా స్కూటీకి లారీ ఢీకొని ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదంలో వనమాల సాయి కృష్ణ (35) మరదలు అనిత (21) అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఇరువురికి ఆగస్టులో వివాహం చేసుకోనున్నారు. మృతుడి అన్న అజయ్ తిరుపతిలో ఉండగా వారింటికి వెళ్లి తిరిగి వస్తుండగా శెట్టిగుంట సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఇరువురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంగంపేట ప్రజలు భయాందోళన చందనవసరం లేదు-ఎఫ్ఆర్వో శ్యాంసుందర్



**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామం మంగంపేట ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ మైనింగ్ డంపులో పెద్దపులి సంచరిస్తుందని సోషల్ మీడియా ఇతర మీడియా ఛానల్లో ప్రచారం జరుగుతున్న కథనంపై రైల్వే కోడూరు ఎఫ్ఆర్ఓ శ్యాంసుందర్ మాట్లాడుతూ మంగంపేట పరివాహక ప్రాంత ప్రజానికం ఎటువంటి ఆందోళన చందనవసరం లేదని గత 24 గంటలుగా సోషల్ మీడియా వేదిక ఇతర కొన్ని మీడియాల్లో ప్రచురితం అయినటువంటి కథనాలు పూర్తిగా అవాస్తవాలేనని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కథనాలపై ఖండిస్తూ మీడియా వేదికగా స్పష్టం చేశారు.

## ఆర్థిక సహాయం చేసిన బికేయంయు అధ్యక్షులు పండుగోల మణి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ లక్ష్మక్క గుండె జబ్బుతో ఇబ్బంది పడుతున్నదని తెలుసుకొని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి వారి సతీమణి కామ్రేడ్ రేణుక వారి పిల్లలు వేదాంత్ ఉష కుటుంబ సభ్యులుగా కలిసి లక్ష్మక్కకు పండ్లు పంపిణీ చేసి కామ్రేడ్ రేణుక చేతులు మీదుగా ఆర్థిక సహాయం చేసి మేము నీకు అండగా ఉంటాం, నీకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు నీకు అండగా ఉంటాం అని నీవు భయపడవద్దు నిన్ను మంచి హాస్పటలకు తీసుకొని పోయిచూపిస్తామని ధైర్యం చెప్పిన కామ్రేడ్ పండు గోలమణి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీకై పోస్ట్ కార్డుల ఉద్యమం

### - అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ వెల్లడి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయతీకై పోస్ట్ కార్డుల ఉద్యమం చేపడుతున్నట్లు సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ పేర్కొన్నారు.ఆదివారం బెంగళూరు రోడ్డులోని జీఆర్టీ హైస్కూల్ నందు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది.అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.ముని గోపాలకృష్ణ, గౌరవా ధ్యక్షుడు వై.ఎస్.మునిరత్నమయ్య, కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షుడు జగన్మోహన్, ముఖ్య సలహాదారు గొల్లపూడి తిరుపతిరావుల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీ పునరుద్ధరించాలని ప్రధాని నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.రాజంపేట పార్లమెంట్ సభ్యుడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి సైతం ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా అవార్డు గ్రహీత గొల్లపూడి తిరుపతిరావును ఘనంగా సన్మానించారు.



జిఆర్టి పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులతో మొదటిస్థానంలో నిలిచినవిద్యార్థి నంద కిషోర్ తల్లిదండ్రులను సన్మానించారు. సరస్వతమ్మను మహిళా ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో నాగరాజు,కృష్ణ కుమార్, టిఎస్ఏ కృష్ణమూర్తి,ధనలక్ష్మి,ప్రసన్నలక్ష్మి, జయమ్మ,రాధికా బాయి, వేంపల్లి అబ్దుల్ ఖాదర్ పెన్షనర్స్ పార్టీ నాయకుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అభివృద్ధి పథంలో గిరిజన గ్రామాలు

### - టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ పాలనలో గిరిజన గ్రామాలు,తండాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పాలనలో జగన్మోహన్ రెడ్డి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో కనీస సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు.వెనుకబడిన జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.350 కోట్లు ఇస్తే గత వైసిపి ప్రభుత్వం నిధులను దారి మళ్లించిందన్నారు.దీంతో వెనుకబడిన జిల్లాలు మరింత వెనకబడ్డాయన్నారు.గిరిజన ప్రాంతాలను కూటమి ప్రభుత్వం పర్యాటకంగా అభివృద్ధి చేయటం ద్వారా గిరిజన యువత,ప్రజలకు



ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నారన్నారు. గిరిజనులకు రహదారి కష్టాలు తీరాయని,కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిపుత్రుల వైద్య సదుపాయం కోసం గిరిజన ఏజెన్సీలలో డోలి మోతకు స్వస్తి పలకడానికి కరడవలసలో కంటైనర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారన్నారు.గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తున్నాయని ఆయన వెల్లడించారు.

## టీడీపీ నాయకులు నూతన కమిటీల ఎన్నికలకు సహకరించండి

### టిడిపి ఎన్నికల పరిశీలకులు వల్లెపు సోమశేఖర్.

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ నియమ నిబంధనలో తో పాటు క్రమశిక్షణ పాటించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకులు వల్లెపు సోమశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తంబళ్లపల్లె నియోజకవర్గం పరిధిలో టిడిపి ఎన్నికల కమిటీలు ఇంకా పూర్తి కాలేదని, పార్టీ అనుబంధ కమిటీలు ఎన్నికలు కూడా ఇంకా పూర్తి కాలేదన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు తంబళ్లపల్లె, మొలకలచెరువు, పీటీఎం, బి కొత్తకోట టౌన్, రూరల్, కురబలకోట, పెద్దమండెం మండలాలలో ఇంకా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నట్లు చెప్పారు. పార్టీ నియమ, నిబంధనలు, ఆదేశాలు ప్రకారం క్రమశిక్షణతో ఆయా మండలాలకు పార్టీ నియమించిన పార్టీ ఎన్నికల పరిశీలకులు బూత్, గ్రామ, కె ఎస్ ఎస్, యూనిట్, ఎన్నికల ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు



తెలిపారు. ఇంకా క్లస్టర్, టిడిపి పార్టీ మండల కమిటీలు, అనుబంధ సంఘాలు కమిటీలు ఎన్నికలు పూర్తి కాలేదని కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అందరూ క్రమశిక్షణతో నూతన కమిటీల ఎన్నికలకు సహకరించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో కోరారు.

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరికి ఘనసన్మానం

### - పెద్దమండ్య మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ వెల్లడి

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్దమండ్యం మండలం,బండక్రిందతాండాకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆదివారం విచ్చేశారు.ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టరుగా కొవ్వాసు జగదీశ్వరికి శుభపరిణామమని,ఈ పదవికి ఆమె వన్నె తీసుకొస్తారన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం జగదీశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.పార్టీ కోసం పనిచేసిన వారందరూ అధిష్టానం దృష్టిలో ఉంటారని తెలిపారు.తనను సన్మానించిన మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఇతర టిడిపి నాయకులకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నారా శ్రీనివాసులు,సర్పంచ్ నటరాజ నాయక్,మైసూర్ శ్రీనివాసులు యాదవ్,మధుకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ

– దేవుడి దయతో వర్షాలు సంవృద్దిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి – వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొ న్నారు. సంబేపల్లె మండలం ప్రకాష్ నగర్ కాలనీ గ్రామం నగరిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఆదివారం జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి సుబ్రమణ్యం, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సేక్ వెంకట్రామిరెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితర నాయకులు తో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు విచ్చేసిన నేతలకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి వారి చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి, తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అపర శ్రీకృష్ణ దేవరాయలుగా అప్పటి సీఎం జగన్ పేరొందారన్నారు. రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే ఆ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయన్నారు. రాయచోటి లోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయ పశ్చిమ రాజగోపురం, మాడ వీధుల నిర్మాణాలు, సంబేపల్లె మండలంలోని శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం, శ్రీ గుహేశ్వరి పసుపతినాధ ఆలయం, శ్రీ దేవపట్లమ్మ తల్లి ఆలయం, శెట్టిపల్లె గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, చిన్నమండెం మండలంలోని మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, మల్లూరమ్మ ఆలయ నిర్మాణాలకు, నియోజక వర్గంలోనిపలు ఆలయాలకు పెద్ద ఎత్తున సి జిఎఫ్‌నిధులమంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఆలయాలనిర్మాణాలతోఆధ్యాత్మికశోభ ఉట్టిపడు చుండడం సంతోషంగాఉందన్నారు.దేవుడిదయతోవర్షాలు సంవృది ్ధగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆలయాలు నాగరితకు ప్రతీకలు: సుగవాసి బాల సుబ్రమణ్యం ఆలయాలునాగరితకు ప్రతీకలని సుగవాసి బాల సుబ్రమణ్యం అన్నారు.ప్రజలందరిలోభక్తిభావంపెంపొందాల న్నారు. శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించిన నగరి వాసులు ప్రకాష్ నగర్ కాలనీ గ్రామంలోని నగరిలో రామాలయంనిర్మాణానికిరూ10లక్షల నిధులను మంజూరు చేయించడంలో మీ కృషి అభినందనీయమంటూ మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి దుస్సాలువలుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అంచల రామచంద్ర, అమర నాద రెడ్డి, ఎంపిటిసి లు కాకులపల్లె రమణా రెడ్డి,శ్రీధర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డిపల్లె మల్లికార్జున రెడ్డి, వడ్డీ వెంకట సుబ్బారెడ్డి,ఖగేంద్ర రాజు, మెడికల్ స్టోర్అన్నారెడ్డి, స్కూల్ విజయ్‌కుమార్‌రెడ్డి,కందూరుఉమా మహేశ్వర నాయుడు, రమేశ్‌నాయుడు,జగన్నాధనాయుడు,సుదాకర్ నాయుడు, తముకుసిద్దయ్య,నాగరాజునాయుడు,చిన్నప్ప నాయుడు, రామ్మోహన్ నాయుడు, కదిరప్ప నాయుడు సంబేపల్లె, నగరి ప్రాంతాల యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కూటమి ప్రభుత్వం

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – లబ్ధిదారులకు రూ. 27 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నిరుపేదల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని బసినికొండ,వడ్డీపల్లి, ఈశ్వరమ్మ కాలనీ,బుగ్గ కాలువ,దొంతి వీధి,ప్యారా నగర్,నిమ్మనపల్లి రోడ్డు తదితర ప్రాంతాలలో దాదాపు 27 లక్షల రూపాయలను 25 మంది లబ్ధిదారులకు టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నేరుగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రజారంజకమైన పాలనను అందిస్తున్నారన్నారు.ఓవైపు రాష్ట్ర పరిస్థితులను చక్కబెడుతూ మరో వైపు అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాలను అర్హులందరికీ అందజేస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నార న్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాదిమందికి అండగా నిలుస్తున్నామన్నారు.కార్పొరేట్‌ఆసుపత్రిలోచికిత్సచేయించుకున్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఓ వరమన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నిధులను మదనపల్లి నియోజకవర్గంలో ఎక్కువ మొత్తంలో ఇప్పించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి,గంగారపు రామ్మూర్తి నాయుడు, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,మాజీ కౌన్సిలర్ సాకే లక్ష్మీదేవి,మాకినేని చంద్రశేఖర్,బీదం గురునాథ్ యాదవ్,జి.వి.నాయుడు పాల్గొన్నారు.

# చైతన్య సర్వీస్ సొసైటీలో ఘనంగా మౌన్విత పుట్టినరోజు వేడుకలు

– చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీ,ఆనంద వృద్ధాశ్రమాల నందు తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోటమండలానికిచెందినగుంతూరు రామాంజులురెడ్డి,భువనేశ్వరిలకుమార్తెగుంతూరు మౌన్విత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా చిన్నారు సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రామాంజులురెడ్డి, భువనేశ్వరిలు మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యుల పుట్టిన రోజు వేడుకలను చైతన్య సర్వీస్ సొసైటీ నందు నిర్వహించు కోవడం ఆనవాయితీన్నారు.మనం సంపాదించిన దానిలో ఎంతో కొంత సమాజ సేవకు వినియోగిస్తేనే సార్ధకము ఉంటుందన్నారు.మా కుమార్తె పుట్టిన రోజువేడుకలుఇక్కడజరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందని, చైతన్యసంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్, జనరల్ సెక్రెటరీ కవిత రాణిలు ఇక్కడ ఆశ్రయం పొందుతున్న చిన్నా రులు,వృద్ధులకు అద్భుత సౌకర్యాలుకల్పిస్తున్నారనికొనియాడారు.సమాజంలోప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లోభాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగాచిన్నారులు,వృద్ధులకు పోషక విలువలతో కూడిన మాంసాహారాన్నివడ్డించారు.అనంతరంసంస్థజనరల్‌సెక్రెటరీ గుంతూ రు రామాంజులురెడ్డి కుటుంబ సభ్యులను శాలువా,మొమెంటోతో సత్కరించారు.

# పెన్షన్ పథకంతో పేదలకు భరోసానిస్తున్న కూటమి ప్రభుత్వం.. నల్లారి



**పీలేరు మేజర్‌న్యూస్ :** దేశంలో ఏ రాష్ట్రందంలో లేని విధంగా వితం తువులు, వృద్ధులు, వికలాంగులకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని లబ్ధిదారులకు అందజేస్తూ భరోసానిస్తూ ఆదుకుంటుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.అన్నమయ్య జిల్లా గుట్టం కొండ,తరిగొండ గ్రామాల్లో ఆయన కూటమి కార్యకర్తలతో కలిసి "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్ర మంలో పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ వాళ్ల సమస్యలను తెలుసుకుంటూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.గత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో వెయ్యి రూపాయలు మాత్రమే విడతలవారీగా పెంచారని,చాలీచాలని పెన్షన్ తో లబ్ధిదారు తీవ్ర ఇబ్బందులు పడే వారిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వృద్ధులు వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు, మంచానికి పరిమితమైన వ్యాధిగ్రస్తులకు 15 వేల రూపాయలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ఎన్నో సవాళ్లను అధిగమించి సంచలనానికి మారుపేరైన సంక్షేమ పథకం "తల్లికి వందనం" ద్వారా ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి పథకం వర్తింప చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే తలమానికంగా నిలిచారని అన్నారు.

# వర్షాలు కురవాలని కప్పదేవర

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం పెద్ద జంగంపల్లిలో ఆదివారం కప్ప దేవర చేపట్టారు.సాంప్రదాయబద్ధంగా గతంలో సజ్జలు, రాగులు,వరి,విత్తనాలను దంచేందుకు రోకలి బడేలను వినియోగించేవారు. రోకలి బడేకు వ్యవసాయ బావులలో ఉండే కప్పలను తెచ్చి, రోకలి బడిపై వేపాకు కట్టి కప్పలను వాటిపై పెట్టిపసుపు,కుంకుమతోపూజచేసి అగర్బత్తిలువెలిగించి.15ఏళ్ల లోపు పిల్లలు పురవీధులలో తిప్పుతూ ప్రతి ఇంటి నుండి పసుపు కుంకుమతోపాటుఒకబిందెడు నీరు ఆరబోసి పిల్లలు పెద్దలు అందరూ సందడిగా నోరు బాదుకుంటూ శబ్దం చేస్తూ వర్షాలు కురవాలి వాన దేవుడా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి వానదేవుడాఅంటూ పూజలు నిర్వహించారు.



# ఆసుపత్రికి జీవం పోసేది ఎప్పుడు ?

**– ముళ్లపోదల్లో కొత్త ఆసుపత్రి – పాత ఆసుపత్రి పెచ్చులూడుతున్నాయి – వర్షంతో కారుతున్న విధులు అక్కడే**



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేలి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి ఇలా ఉంది ఆసుపత్రికి జీవం పోసేది ఎప్పుడు అని ఎదురు చూడాల్సిన పరిస్థితి రోగులకు ఏర్పడింది. ఏంటి అలా అంటున్నారు అనుకుంటున్నారా. అక్కడే కొత్త ఆసుపత్రి కట్టాలని అప్పటిలో నాయకులు తిరిగి మరి ఆసుపత్రిని కట్టేందుకు నిధులు తెచ్చారు. అప్పటినుండి మొదలుకొని ఇప్పటివరకు రూపురేఖలు దిద్దుకుంటూనే ఉంది. పాత ఆస్పత్రి చూద్దామనుకుంటే పెచ్చులూడిపోయి వర్షం పడినప్పుడు కారుతూ దర్శనమిస్తుంది .పాపం అక్కడ విధులు నిర్వహించేవారు మాత్రం ఎలా ఉన్నా పని చేయాల్సిందే. కొత్త ఆసుపత్రిని చూసుకుంటూ ఎప్పుడెప్పుడు పోదామా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తామా అని కలలు కంటున్నారు సిబ్బంది. ప్రశాంతమైన వాతావరణంలో కొత్త ఆసుపత్రి నిర్మాణం జరిగింది .ఎప్పుడు ప్రారంభిస్తారు ఎవరు ప్రారంభిస్తారు. అసలు సమస్య ఏంది పూర్తి హంగులు ఉన్న ఆసుపత్రి తలుపులు ఎందుకు మూతపడి ఉన్నాయి. బయట పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి ఎందుకు ఎవరూ పట్టించుకోలేదన్న మాట ఒక ప్రశ్నగా మారిందని ఆ ఆసుపత్రిని చూసినవారు పలు రకాలుగా అనుకుంటున్నారు. ప్రభుత్వము ఉన్నత స్థాయి అధికారులు దావాఖాన పై దృష్టి పెడితే తప్ప ఈ కొత్త ఆసుపత్రి తెరిచేటట్లు లేరని పాత ఆసుపత్రికి వచ్చిన రోగులు బయట అనుకుంటున్నారు. ఆసుపత్రికి పోయే మొదట దారిలోనే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. రోగం తగ్గించుకునేందుకు ఆసుపత్రికి వెళతారు కొందరు ఆ చెత్తాచెదారం వద్ద దోమలు ఉత్పత్తి చెంది ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా ఇది ఒక సమస్యగా మారింది. వీటన్నిటి నడుమ పేదవాడు మధ్యతరగతి కుటుంబాలు వారు ఇబ్బంది పడతారు. మాకేమిలేని నాయకులు అనుకుంటూఉంటారని ఆసుపత్రికి వచ్చే వారు అంటున్నారు. ఇంకా కొద్ది రోజులు పోతే ఆ కొత్తగా కట్టిన ఆసుపత్రి కూడా పాతదైపోద్దేమో అని కూడా అంటున్నారు. ఇప్పటికి ఎన్ని సంవత్సరాలు అయింది మొదలుపెట్టి ఇంతవరకు ఆ ఆసుపత్రికి జీవం పోసే నాధుడే లేదని కూడా మరి కొందరు ఎద్దేవ కూడా చేస్తున్నారు. వారెవరో అందరికీ తెలిసినా ఏమీ అనలేరు లేని కూడా దవాఖానకు వచ్చేవారు అంటున్నారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రికి త్వరగా జీవం పోసి మనుషుల ప్రాణాలు కాపాడాలని పండంటి బిడ్డలకు జన్మనిచ్చే తల్లులకు ఈ ఆస్పత్రులు అయినా అన్ని సమకూరుస్తారని గర్భిణీ మహిళలు అంటున్నారు. చూద్దాంఇంకేన్నాళ్లకుమోక్షంవస్తుందో మరి ఎదురు చూడాల్సిందేగాఎదురుచూద్దామామరి ఏమి జరుగుతుందో ఎదురు చూడాల్సిన పరిస్థితి ప్రజలకు పట్టింది.




## రామయ్యను దర్శించుకున్న పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్

**ఘన స్వాగతం పలికిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు**



**ఒంటిమిట్ట, మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట,రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆదివారం దర్శించుకున్నారు ముందుగా ఎమ్మెల్సీ టిడి జనార్దన్‌నుకు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, నడింపల్లి మౌలాలి ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం రామాలయం చేరుకున్న ఎమ్మెల్సీ కి టిటిడి ఆలయ మర్యాదలతో టిటిడి అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను పరిశీలించారు. ఘన స్వాగతం పలికిన రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు. టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి, ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ, ఒంటిమిట్ట ఎంపీపీ నల్ల గుండు సుబ్బారెడ్డి మరియు నాయకులు రఘురాం రెడ్డి దత్తాత్రేయులు వినోద్ రెడ్డి , మండల టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

**టిడిపి వీరబల్లి మండల అధ్యక్షులు యం.భానుగోపాల్ రాజు**



**వీరబల్లి ,మేజర్న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని టిడిపి వీరబల్లి మండల అధ్యక్షులు యం.భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. ఆదివారం వీరబల్లి మండలంలోని తాటిగుంటపల్లి గ్రామ పంచాయతీలోని రెడ్డివారిపల్లి హరిజనవాడలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు సారధ్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెల్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆ కుటుంబాలకు అందిన పథకాలను, గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ రాజు, మండల ఉపాధ్యక్షులు దుర్గం ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకట్రామరాజు, నేతి రామ్మోహన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ మహిళపై దాడి చేయడం నీచమైన చర్య

**– మీ తప్పులు ఎత్తి చెబుతున్నారని బీసీ మహిళపై దాడులా – వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్**




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మీరిచ్చిన తప్పుడు వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళపై దాడులు చేస్తున్న కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళలపై తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు దాడి చేయడం చాలా నీచమైన చర్య అన్నారు. చంద్రబాబు ఆరోజు మీరు ఇచ్చిన హామీలు ఈరోజు నెరవేర్చలేదని బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని జనాలలోకి వివరించడానికి వెళుతున్న బీసీ మహిళపై దాడి చేయడం అమానుషం అన్నారు. ప్రజలకు ఇంటి వద్దకే రేషం అందిస్తున్న రేషన్ వాహనాలు తీసేసి ప్రజలకు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. నెలకు ప్రతి మహిళకు 1500 వందల రూపాయలు ఇస్తానని చెప్పారు ఇప్పుడు 14 నెలలు గడుస్తున్న మహిళలకు రావాల్సిన అప్పు 14 నెలలకు 21000 వేల రూపాయలు అందలేదన్నారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు చొప్పున ఇవ్వాల్సిన అప్పు 46 వేల రూపాయలు.. రైతు భరోసా 20వేల రూపాయలు ఇంకా ఇవ్వలేదు అన్నారు. మహిళలకు ఉచిత బస్సు చెప్పి 14 నెలలవుతున్న ఇప్పటికీ మాయమాటలు చెబుతూనే ఉన్నారు అన్నారు.

## నగరిలో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యంలు

**సంబేపల్లి మేజర్న్యూస్:** సంబేపల్లె మండలం ప్రకాశ్ నగర్ కాలనీ గ్రామం నగరిలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యంలు పర్యటించి, ప్రజలు,పార్టీ కార్యకర్తలు, నాయకులతో మమేక మయ్యారు.కందూరు రామచంద్ర నాయుడు, ఉమా మహేశ్వర నాయుడుల నివాసంలో తేనీటి విందు స్వీకరించారు.వర్షాలులేక రైతులు పడుతున్న ఇబ్బందులు, పంటలకు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల సమ స్యలపై చర్చించారు. పాలుకు గిట్టుబాటు ధర లేదని వారి ఎదుట రైతులు వాపోయారు.



# అపర కాశి... తాళ్లపాక



ఆధ్యాత్మికోపన్యాసం గావిస్తున్న ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** పద కవితా పితామహుడుఅన్నమాచార్యులుపుట్టి పెరిగిన తాళ్లపాక గ్రామం శ్రీ సిద్దేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ చక్రము గల దివ్య క్షేత్రమై, అపర కాశిగా ప్రఖ్యాతిగాంచినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. గ్రామంలో జరుగుతున్న శ్రీ సిద్దేశ్వర, శ్రీ చెన్నకేశవ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన తాళ్లపాక స్థల పురాణం, అన్నమాచార్యల జీవితం అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం గావించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూశంఖ,చక్ర, గదాధారియైన శ్రీమహావిష్ణువే ఇక్కడి చెన్నకేశవ స్వామి అని, ఈ ఆలయంలో ప్రత్యేకంగా శ్రీ చక్రానికి గుడి కట్టి నిత్య పూజలు నిర్వహిస్తున్నారని ఇలా శ్రీ చక్రానికి నిత్య పూజలు జరిగేది పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసి కాశి లోనేనని, అంతటి ప్రాశస్త్యం గలిగిన తాళ్లపాక అపర కాశిగా వాసికెక్కిందని ఆయన సోదాహరణంగా వివరించారు. సాక్షాత్తుశ్రీహరిఅవతారుడుగా అన్నమాచార్యులు ఇక్కడ జన్మించి, కలియుగ వైకుంఠుడైన శ్రీ వేంకటేశ్వర స్వామిని గూర్చి 32వేల సంకీర్తనలు రాయడంతో ప్రపంచ ప్రఖ్యాతితోపాటు చరిత్రలో తాళ్లపాక గ్రామం ప్రముఖ స్థానాన్ని సంపాదిం చుకుందని ఆయన కీర్తించారు. శివ కేశవులు ఇరువురికి అభేదమును పాటిస్తూ ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలు ఒకే వేదిక పైన నిర్వహిస్తుండడం తాళ్లపాక గ్రామ ప్రత్యేకత అని ఆయన వివరిం చారు.జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ పి గోపి బాబు పర్యవేక్షణలో జరిగినఈకార్యక్రమంలోధార్మిక ఉపన్యాసకులు కందిమల్ల రాజారెడ్డి అన్నమయ్య జీవిత చరిత్ర విశేషాలపై ప్రసంగించారు. ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

– అన్నిదానల్లో అన్నదానం మిన్న – అధ్యక్షుడు లయన్ పి శ్యామ్

– అన్నదాత సుఖీభవ – రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్‌క్లబ్ఆఫ్‌రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఆదివారంనాడులండన్‌నివాసస్థులు యం. లోకనాథ్ రెడ్డి ఆర్థిక సహాయంతో చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకుఅన్నదానకార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు తెలిపారు. అనంతరం దాత లండన్ నివాసస్థులు యం.లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్‌లయన్ షేక్. మహమ్మద్, మాజీ అధ్యక్షుడుల యన్‌పి శివారెడ్డి,ఉపాధ్యక్షుడు లయన్ వి హరీష్ చంద్ర, కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు, లయన్ ఎస్.షంషీర్ వలిపాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యా పీఠం కడప విభాగ్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ పసుపులేటి శంకర్

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** శ్రీ సరస్వతి విద్యాపీఠం ఉపాధ్యక్షులుగా డాక్టర్ పసుపులేటి శంకర్ నియమితులయ్యారు.ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడిగా కొనసాగుతున్న శంకర్ నియమితులైనట్లు పీఠం సమితి కార్యదర్శి కార్యవర్తనములు జారీ చేశారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ కడప అన్నమయ్య తిరుపతి చిత్తూరు జిల్లాలలో ఈ పీఠం ద్వారా 72 విద్యాసంస్థలు నడుస్తున్నాయనిశంకర్‌చెప్పారు.సమాజ పోషితము ద్వారా నడిచే ఈ విద్యా సంస్థలలో విద్యార్థులకు గుణాత్మక మంచి క్రమశిక్షణ విద్యతో పాటు దేశభక్తి పెంపొందించే విధంగా విద్యా విధానము ఉంటుందన్నారు. ప్రతి పాఠశాలకు నిర్వహణ కమిటీ ఉంటుం



దని వారి ద్వారా పాఠశాలకు మంచి వసతులు,ఆర్థిక వనరుల సమీకరణ, పాఠశాల, విద్యా ప్రమాణాల పనితీరు మెరుగు గురించి కృషి చేస్తామని శంకర్ చెప్పారు.

# చారిత్రత్మాక బిటి కళాశాల పూర్వవైభవానికి కృషి

కళాశాల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ – టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలోని చారిత్రత్మాక బిటి కళాశాల పూర్వవైభవానికి కృషి చేస్తామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని టిఎన్ఎస్ఎఫ్ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ మార్పూరి రమేష్ మాట్లాడుతూ బీటీ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో ఉన్నటువంటి నాలుగు ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు.బీటీ కళాశాల తప్ప మిగిలిన మూడు కళాశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా స్వాధీనం చేసుకున్నారని,కానీ బీసెంట్ దివ్యజ్ఞాన కళాశాలను మాత్రం తొందరపాటు చర్యలో భాగంగా కళాశాలను అనెగ్జర్ –1 ప్రకారం చేసుకోలేదన్నారు.ఇప్పటికీ కళాశాల భూములను కానీ,భవనాలను కానీ బీటీ కళాశాలలో ఉన్నటువంటి పరిపాలన, ఆర్థికపరమైనటువంటి రికార్డులను కూడా ప్రభుత్వానికి అప్పగించలేదన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో పెద్దలు కేవలం నామమాత్రానికి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనిబీసెంట్ యూనివర్సిటీ చేస్తున్నామని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారన్నారు.యూనివర్సిటీ కావాలంటే యూజీసీ నియమ,నిబంధనల ప్రకారం కళాశాల భూములు, విద్యార్థుల సంఖ్య ఫలితాలు,గ్రూపులు పైవాటన్నింటినీ కూడా పరిగణలోకి తీసుకొన్న తర్వాతనే యూనివర్సిటీ చేయాలా లేదా అనేది యూజీసీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.కానీ గత ప్రభుత్వం కేవలం విద్యార్థి సంఘాలు మరియు పూర్వ విద్యార్థుల పోరాట ఫలితంగానే నామమాత్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చింది తప్ప ఒరిగిందేమీ లేదన్నారు.కేవలం జీవో నెంబర్ – 29ని ఇచ్చి అందులో తప్పులు జరిగాయని,నాలుగైదు కమిటీలను నియమించి ఏ కమిటీ రిపోర్టును గాని బయట పెట్టకుండా ఇందులో ఉన్నటువంటి వారికి యాజమాన్యం లెక్చరర్లను తీసుకునే సందర్భంలో ఏమాత్రం నిబంధనలు పాటించకుండా ఉన్నారని కమిటీలకు తెలిసిన గత ప్రభుత్వం ఏమి చేయలేదని విమర్శించారు.కాబట్టి బీటీ కళాశాల మీద ఎలాంటి అపోహలు,అనుమానాలకు తావులేకుండా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి కళాశాలలో ఉన్న సమస్యల మీద తప్పకుండా న్యాయం జరిగేందుకు విద్యాశాఖ వారు ప్రయత్నం చేస్తున్నారని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి.ఉత్తన్న,ఇ.ప్రసన్నకుమార్ అఖిల్,ప్రసన్న కుమార్,నాని,ఆనంద్ రెడ్డి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు,సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తా

– ఏపీపిటిడి ఈయు గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఏపిపిటిడి మదనపల్లి ఆర్టీసీ –1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఆదివారం ఎస్బిఐ కాలనీ ఎక్స్టెన్షన్ నందు గల ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు యూనియన్ నాయకులతో కలిసి కృతజ్ఞత సమావేశంఏర్పాటుచేశారు.ఈసందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా మదనపల్లి వన్,టు డిపో గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు.యూనియన్ రాష్ట్ర అధినాయకత్వం సూచనలు రాష్ట్ర రోడ్డు,రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వారి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా తన ప్రమాణ స్వీకారానికి విచ్చేసి జయప్రదం చేసిన ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి.కుమార్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అంతేకాకుండా స్థానికంగా ఈ కార్యక్రమానికిదగ్గరుండిఅన్నిఏర్పాట్లు చేసిన ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్‌వర్కింగ్‌ప్రెసిడెంట్ సాదిక్ అలీ,మదనపల్లె వన్ డిపో అధ్యక్షుడు జి.మధుసూదన్,కార్యదర్శిఈశ్వరప్ప,టూడిపోఅధ్యక్షుడు పి.శ్రీనివాసులు,కార్యదర్శిఎస్.కె.హుస్సేన్,గ్యారేజ్‌సెక్రటరీలురాజశేఖర్, ఎస్.హెచ్ హుస్సేన్, ఎన్.కుమార్,బీసీఎస్ నాయక్,సురేష్ మరియు పెద్ద ఎత్తునహాజరైనటిడిపి,జనసేన,బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.మదనపల్లివన్,టూడిపోఎంప్లాయిస్ యూనియన్ నాయకుల సహాయ, సహకారాలతో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.తనపై కూటమి నాయకులు,ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చూపిన ఆప్యాయతనుజీవితాంతంగుర్తుపెట్టుకుంటానని,మీఅభిమానం ముమ్మందు తనపై ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

# సేవా కార్యక్రామాలలో విద్యార్థులు ఎల్లప్పుడూ ముందుండాలి

శ్రీ వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇ.శివశంకర్ పిలుపు – తలసేమియాతో బాధపడుతున్న బాలుడికి రూ.10 వేలు ఆర్థిక సాయం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సేవా కార్యక్రమాలలో విద్యార్థులు ఎల్లప్పుడూ ముందుండాలని వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కమ్ డైరెక్టర్ శివశంకర్ స్పష్టం చేశారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చరణ్ తేజ కుటుంబానికి విద్యార్థులు,అధ్యాపకుల నుండి పోగుచేసిన రూ.10 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగాఆదివారంఆయనమాట్లాడుతూమదనపల్లి పట్టణం, నీరుగుట్టువారి పల్లి రాంరెడ్డి లే ఔట్ నందు నివాసముంటున్న హరిబాబు, గీతాంజలిల కుమారుడు చరణ్ తేజ (12) తలసీమియా వ్యాధితో బాధ పడుతున్నాడనే విషయం తెలుసుకుని బాలుడి తల్లితండ్రులు, ఇబ్బందులను గమనించి,తమ వంతు బాధ్యతగా రూ.10 వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.బాల్యంలోనే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చరణ్ తేజ భగవంతుడు



ఆశీస్సులతోత్వరగాకోలుకోవాలని,వారి తల్లి తండ్రులకు మనోధైర్యాన్ని కల్పించాలనిప్రార్థిస్తున్నామన్నారు.మరింత మంది దాతలు ముందుకు వచ్చి వారికి అండగా నిలవాలని కోరారు.చిన్నారికి ఆర్థిక సహాయం అందించిన విద్యార్థులు,సిబ్బందిని ఆయన అభినందించారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకే మదనపల్లె ఆసుపత్రి భవనం రిజిస్ట్రేషన్





### రిజిస్ట్రేషన్ ఫీజు,స్టాంపు డ్యూటీ చెల్లించాం - ప్రభుత్వానికి,రిజిస్ట్రేషన్ శాఖకు ఎటువంటి నష్టం చేయలేదు - భవన యజమాని డాక్టర్ రామానాయుడు స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : పట్టణంలోని సిటిఎం రోడ్డులో గల మదనపల్లె ఆసుపత్రి భవనం రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ప్రస్తుతం కొనుగోలు చేసిన భవన యజమాని డాక్టర్ రామానాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మదనపల్లె ఆసుపత్రి భవనాన్ని గత యజమానులైన కొందరు ప్రముఖ డాక్టర్లు నిర్మించడం జరిగిందన్నారు.ఎన్నో ఏళ్లుగా ఆ భవనం ఖాళీగా ఉండడంతో ఎలాంటి ఆదాయం రాలేదని తెలిపారు. కమర్షియల్‌గా వున్న ఈ భవనానికి మున్సిపల్ ట్యాక్స్ చెల్లించలేనిపరిస్థితి ఏర్పడిందన్నారు.సదరు యజమానులు కమర్షియల్‌గాఉన్నఈభవనాన్నిరెసిడెన్షియల్‌గా మార్చాలని మున్సిపల్ కార్యాలయంలో లెటర్ పెట్టుకోవడం జరిగిందన్నారు.మున్సిపల్ అధికారులు పూర్తి విచారణ చేసి రెసిడెన్షియల్‌గా మార్చారన్నారు.ఆ తరువాత రెసిడెన్షియల్ కిందే మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తున్నాం న్నారు.గత యజమానుల నుండి మదనపల్లె ఆసుపత్రి భవనాన్ని తాము 8 నెలల క్రితం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.భవనం రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ఫీజు,స్టాంపు డ్యూటీ చెల్లించి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు.తాను30 సంవత్సరాలుగా ప్రముఖ హోమియోపతి డాక్టరుగా పనిచేస్తూ గత 20 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానన్నారు. ఎప్పుడు కానీ భూములు,స్థలాలు, భవనాలు అన్ని రికార్డులు లీగల్ గా ఉంటేనే కొనుగోలు చేస్తానని స్పష్టం చేశారు.ఆసుపత్రికి రిజిస్ట్రేషన్ విషయంలో వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన వెల్లడించారు.

## రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

- యోగి వేమన,ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని వినతి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న వినతి



**రాయచోటి,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని,అలాగే గత వైసిపి ప్రభుత్వంలో యోగివేమన మరియు ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ పోస్టులు భర్తీ చేసి ఎటువంటి రోస్టర్ విధానం పాటించకుండా అవినీతి అక్రమాలుకు పాల్పడ్డారని విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న బృందం ఆదివారం రాయచోటి పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఉన్న 17 విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి పరిశోధన కేంద్రాలుగా ఉండవలసిన విశ్వ విద్యాలయాలు నిధులు,సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని, ప్రొఫెసర్స్, నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయకపోవడంతో రుసా యూజీసీ నిధులు రాకుండా నిలిచిపోయాయి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 14 విశ్వవిద్యాలయాల్లో ఇన్చార్జి పాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఇంచార్జ్ పాలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో యోగివేమన మరియు ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి అనధికారికంగా ఆ ప్రభుత్వ ఆయాంలో ఆర్కిటెక్చర్ రిజిస్ట్రార్ గా కొనసాగుతూ అక్రమ పద్ధతిలో ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా రోస్టర్ పద్ధతి లేకుండా నిరుద్యోగులనుండిలక్షల రూపాయలు డబ్బులు తీసుకొని యోగివేమన ఆర్కిటెక్చర్ విద్యాలయాల్లో ఔట్ సోర్సింగ్ పోస్టు నియమించారన్నారు.పై అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు రాయచోటి నాయకులు రవీంద్ర, శివ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వేతనాలు పెంచాలి - సీఐటీయూ




**రాజంపేట మేజర్ న్యూస్:** పురపాలికల్లోని వాటర్ సెక్షన్ ఎలక్ట్రికల్ సెక్షన్ కార్మికులకు వేతనాలు తక్షణమే పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలిరవికుమార్ డిమాండ్ చేశారు. వాటర్ ఎలక్ట్రికల్ సెక్షన్ కార్మికులకు మద్దతుగా ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక పురపాలక కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు నుండి కార్మి కులకు వేతనాలు పెంచకుండాకాలయాపన చేస్తున్నా రని, ప్రభుత్వాలు మారినా కార్మి కులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగాచేపడుతున్న కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, గంగయ్య, రమేష్, సుబ్బ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## GENERAL KNOWLEDGE (CURRENT AFFAIRS) FOR ALL COMPITATIVE EXAMS

(Continued from previous issue...)

13)who is the winner of ABEL prize 2025?
- A) Mithun Chakraborty
- B) Sanjay Malhotra
- C) Poonam Gupta
- D) Masaki Kashiwara

14)Which is correct?
- A) In 2025 ICC Champions Trophy Final Match India defeated New Zealad by 4 Wickets
- B) India wins ICC Champions Trophy 3 times
- 1. A only
- 2. B only
- 3. both A and B
- 4. A , B are wrong

15) The world chess championship 2024 was held in ?
- 1)India 2)china
- 3)singapore 4)America

16) who is the world women's chess champion 2025?
- 1)ju wenjun 2)Tan jhongi
- 3)Hampi 4)Harika

17) who is the Man of the series in ICC CHAMPIONSHIP 2025?
- A)Kohli
- 2) Rohit Sharma
- 3) Rachin Ravindra
- 4) Rvindra Jadeja

18) No.of people got padmavibhushan in 2025?
- A)9 B) 8
- C) 7 D) 6

19) Total no. of Padma awards announced 2025?
- A)136 B)137
- C)138 D)139

20).The International Olympic Committee (IOC) New President kirsty Coventry belongs to which country?
- A)America B) England
- C) Zimbabwe D)Canada

ANSWERS

13)D 14)C 15)C 16)C
17)A 18)C 19)C 20)D



Y. Mallikharjuna Rao
MPPS Kottapalli,
Palnadu Dist.

## సుపరిపాలనకు తొలి అడుగు డోర్ డోర్ క్యాంపెయిన్ నిర్వహించిన సయ్యద్ మెహతాజ్ బేగం..

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆదేశానుసారం స్థానిక కోడూరు మండలంలోని బూత్ నెంబర్ 84 నందు సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించి గడిచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన పనితీరు గురించి వివరించి వాళ్ల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శిసయ్యద్ మెహతాజ్ బేగం తెలిపారు.



# తండ్రి ఆశయ సాధనే లక్ష్యం

▸▸ మేము ఎన్టీఆర్ వారసులం ▸▸ కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదు ▸▸ పార్టీ కోసమే పని చేస్తాం...కార్యకర్త జోలికొస్తే పాతేస్తాం ▸▸ పాలకొండ్రాయుడు సంస్మరణ సభలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల పెన్నిధి , నిరుపేదల ఆశాజ్యోతి,పేదల పక్షపాతి రాయలసీమ రారాజు రాయచోటి ముద్దుబిడ్డ మాజీ ఎంపీ మరియు ఎమ్మెల్యే స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు ఆశయ సాధన కోసం పనిచేస్తానని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు, రాయచోటి టిడిపి సీనియర్ నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. ఆదివారం మండల కేంద్రానికి సమీపంలోని భైరవ గుట్ట వద్ద సుండుపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు సుగవాసి పాలకొండ్రాయుడు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ మేము ఎన్టీఆర్ వారసులం టిడిపి నాయకులు కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని పార్టీ ఆదేశానుసారం పనిచేస్తాం అలాగని పార్టీకి మోసం చేస్తే పాతేస్తామన్నారు కష్టపడి పని చేసిన ఏ కార్యకర్త జోలికి వచ్చిన మీ తరపున నేను ముందుండి పోరాడతానని ఆయన భరోసా ఇచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గంలో టిడిపి ఓటమికి కారణమైన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశానుసారం టిడిపి కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే కొంత మంది కోవర్టులు రాజంపేటలో టిడిపిని ఓడించారని విమర్శించారు. టిడిపిలో ఉంటూ పదవులు అనుభవిస్తూ టిడిపిని మోసం చేసిన వారికి పుట్టగతులు ఉండవన్నారు. అలాంటి వారికి అధిష్టానం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. వర్గాల పేరిట టిడిపి కార్యకర్తలకు ద్రోహం చేస్తే బండకేసి కొడతామన్నారు. టిడిపి కార్యకర్తలపై చెయ్యి వేస్తే మీ తాతల దగ్గరికి పంపి స్తామన్నారు. రాయచోటిలో రాజంపేటలో కార్యకర్తలకు అండగా నిలబడతామన్నారు.





రెండునియోజకవర్గాల్లో కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తన తండ్రి ఏ ఆశయంతో పనిచేశారో అందరికీ తెలుసు కానీ ఆయన చివరి రోజుల్లో సుగవాసి కుటుంబానికి కొంతమంది తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 84 సంవత్సరాల వయసులో కూడా రాయచోటిలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపినీ గెలిపించారన్నారు. తన తండ్రి ఏ బాటలోనడిచారో అదే బాటలో నడుస్తానని పేద ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వేలాదిమంది సంస్మరణ సభకు తరలిరావడం సంతోషదాయకం అన్నారు. మా తండ్రి మాకిచ్చిన వారసత్వం మీ అందరి అభిమానం అన్నారు. మా తండ్రికి అండగా నిలిచిన సుండుపల్లి మండల ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు.

# ఇష్టారాజ్యంగా ఇసుక దందా

▪ అభివృద్ధి ముసుగులో దోపిడీ భీభత్సం ▪ రాత్రి పగలని తేడా లేకుండా సాగుతున్న వసూళ్ల పర్వం ▪ ఒక పర్మిషన్తో అనేక ట్రాక్టర్లు ▪ అధికారులు మూగ వైఖరి ▪ ఆదాయమే పరమావధిగా అక్రమ దోపిడి



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలంలో ఇసుక పేరుతో వసూళ్ల పర్వం నిరాడంబరంగా, నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. వీరబల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు,అక్రమ రవాణా అర్ధరాత్రి నుంచే ప్రారంభమవుతున్నాయి.పర్మిషన్ ఉన్నా లేకపోయినా అక్రమ రవాణా అధికారులకు తెలిసే కొనసాగుతోంది. పర్మిషన్ ఒకటే ఉన్నా అనేక ట్రాక్టర్లు రావడం, బహిరంగంగా రవాణా సాగించడం చూస్తుంటే మండలంలో నిబంధనలు అనేది కానరావడం లేదు. అడిగిన వారికి అడిగినంత ముట్టజెప్పి అధికారుల కన్నుగప్పి ఇసుక తరలిస్తున్న ఈ అక్రమ రవాణా పై స్థానిక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి కోసం ఇసుక అవసరమే, కానీ ఆ ఇసుక దందా దొంగలబాటలో మలచడం మాఫియా రాజ్యం నడిపించడమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వికాసం అనే పేరుతో రైతులు ప్రాంతాల్లోని నదుల నుంచి ఇసుక తరలిస్తున్న వాహన దారులు, దందాదారులు అధికారుల పర్మిషన్లను ఒకసారి చూపించి పది సార్లు దోపిడీ చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎవ్వరూ స్పందించకపోవడం, పైగా కొందరు అధికారులు ఈ వ్యవస్థకు భాగస్వాములవుతున్నారన్న అనుమానాలు మరింత బలంగా వినిపిస్తున్నాయి. ఒక్కొక్కరికి ఒక్కో రేట్ కట్టి ట్రాక్టర్లు వెళ్లడం ఎంతవరకు సమంజసం అని, రైతులు హక్కులను తొక్కే ఈ అక్రమ





వ్యవస్థను వెంటనే అరికట్టాలని ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. అభివృద్ధి ముసుగులో ఇసుక దోపిడీ కాదు, నిబంధనల మేరకు, పర్యావరణాన్ని, హక్కులను గౌరవించే విధంగా ఇసుక వినియోగం జరగాలంటూ స్థానిక ప్రజలు స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నారు. ఒక పర్మిషన్తో పదుల ట్రాక్టర్లు రావడం, అధికారుల మౌనము, ప్రజల ఆవేదనను ఇవన్నీ కలిపి చూస్తే ఇది వికాసం కాదు, వినాశనం అని చెప్పక తప్పదు.

## చిట్వేలి పుల్లంపేట ఘాట్ రోడ్‌లో ట్రాక్టర్ బోల్తా

### తృటిలో తప్పించుకున్న డ్రైవర్



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేలి నుండి పుల్లంపేట కు వెళ్లే ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ ట్యాంకర్లు అర్ధ ట్యాంక్ నీరు ఉండడంతో బోల్తా పడినట్టు సంఘటన చూసినవారు తెలియజేశారు. అప్పటికప్పుడే ఎటువంటి గాయాలు డ్రైవర్ బయటపడ్డాడు ఈ సంఘటన చూసిన ఆ దారిన వెళ్లేవారు. ప్రమాదాలకు నిలయంగా మారిందని ఈ రహదారిన ఎటువంటి సూచిక బోర్డులు లేకపోవడంతో వేగంగా వెళ్లేవారు. జరుగుతుందని ఇటు మధ్య వారం క్రితం కూడా బైక్ పై వెళుతూ కింద పడి గాయాల పాలైన చిట్వేలికి చెందిన భీమయ్య అనే వ్యక్తి అతను బైకు కూడా చోరీకి గురి అయింది పోలీసులు విచారణ చేపట్టారు. ఇటు మధ్యకాలంలో చిట్వేలు నుండి పుల్లంపేట కు వెళ్లే ఘాట్ రోడ్‌లో ప్రమాదాలు ఎక్కువయ్యాయి వీటిని అరికట్టేందుకు ఆర్ అండ్ బి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా ఆ ఘాట్రోడ్లో ఏర్పాటు చేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చుని ఆ వాహనదారులు అంటున్నారు.




## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన **నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో** ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**